



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 09 ఫిబ్రవరి 2026

### కబ్జాలపై విరుచుకుపడ్డ

# బుల్డోజర్ యాక్షన్.....

- ⇨100 కోట్ల పై చిలుకు భూమినీ కాపాడిన హైడ్రా ....
- ⇨పాత లేఅవుట్ కు రక్షణ కవచం... హైడ్రా యాక్షన్..
- ⇨ఏళ్లు గడుస్తున్న తీరని సమస్య... హైడ్రాతో అంతం...
- ⇨ప్లాట్స్ ఓనర్ల కళ్ళలో ఆనందం...
- ⇨సుమారు నాలుగు ఎకరాల భూమి అప్పగింత....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని చక్రపురి కాలనీలో కబ్జా కు గురి అయిన సర్వే నంబర్ 135 లో 1253 గజాల పార్కు స్థలమును



మరియు 40 ఏళ్ల క్రితం చక్రపురి కాలనీ హుడా లేఅవుట్ గా ఏర్పాటు చేశారు. అందులోని రోడ్లు, పార్కు స్థలము బాధితుల 30 ప్లాట్లు కబ్జా చేసి, భూ బాధితులను భయభ్రాంతులకు గురి చేశారు. భూ బాధితులు ఆరు నెలలుగా హైడ్రా అధికారుల చుట్టూ తిరుగుతూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. బాధితుల ఫిర్యాదులకు స్పందించిన... హైడ్రా అధికారులు ఆదివారం తెల్లవారుజామున 20 బుల్డోజర్లతో కబ్జాకు గురైన నాలుగు ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అక్రమణ లు అడ్డంకులను తొలగించి చర్యలు చేపట్టారు. హైడ్రా అధికారులు తెల్లవారుజామున 200 మంది ఫోర్స్ తో వచ్చి కబ్జాల నుండి భూములను తిరిగి స్వాధీన పరుచుకున్నారు. భవిష్యత్తు లో కబ్జాలకు అవకాశం లేకుండా భద్రత చర్యలు చేపట్టారు. కబ్జాలకు పాల్పడ్డ వ్యక్తులపై క్రిమినల్ కేసులు ఏర్పాటు చేస్తామని హైడ్రా,పోలీస్ అధికారులు హెచ్చరించారు. హైడ్రా స్పందించిన తీరుపై స్థానిక ప్రజలు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో హైడ్రా సీఐ బాలగోపాల్, అమీన్పూర్ సిఐ నరేష్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన

## అభ్యర్థులను గెలిపించుకోండి

- ◆ అభివృద్ధి బాధ్యత నాది
- ◆త్వరలో అందోల్ లో పరిశ్రమల ఏర్పాటు
- ◆ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా -

**అందోల్ మేజర్ న్యూస్ :**

జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని



మిగతా 2 లో..

## ప్రజావాణి తాత్కాలిక వాయిదా.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్ కార్యాలయం తో పాటు మున్సిపల్ ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి తాత్కాలిక వాయిదా. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో తాత్కాలికంగా వాయిదా చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో

మిగతా 2 లో..

## ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్.



2 లో..

## బిఆర్ఎస్ పాలనలో

## దుబ్బాకను దోచుకున్నారు.

◆మంత్రి వివేక్ వెంకటస్వామి ఫైర్...



2 లో..

# నిర్లక్ష్యానికి నిదర్శనం పల్లె ప్రకృతి వనం...

-నాడు జిల్లా అధికారుల ప్రశంసల వెల్లువ... -నేడు మందుబాబులకు అడ్డాగా మారిన వైనం....



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

కుకునూరుపల్లి మండల కేంద్రంలో గ్రామస్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన పల్లె పకృతి వనం ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా తయారైంది. పచ్చని చెట్లు పూల మొక్కలతో కళకళలాడాల్సిన ఈ ప్రకృతి వనం ఇప్పుడు పిచ్చి మొక్కలు

మిగతా 10 లో..

### అసలు ఎవరో.. నకిలీ ఎవరో

## ప్రజలకు తెలుసు..



2 లో..

# అసలు ఎవరో.. నకిలీ ఎవరో ప్రజలకు తెలుసు..

## హామీలు ఎగ్గొట్టిన నువ్వే అసలైన 'నకిలీ'

## - సీఎం రేవంత్ రెడ్డి భూపాలపల్లిలో చేసిన వ్యాఖ్యలపై హరీష్ రావు ఫైర్




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

గల్లీల్లో పారే మురుగు నీరు కన్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి నుండి వచ్చే మురికి మాటలు మరింత కంపు కొడుతున్నాయి.

కమిషన్ల కోసం 40,000 కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ఉన్నాయి కానీ.. ఉద్యోగులకు, పేదలకు ఇవ్వడానికి రేవంత్ దగ్గర డబ్బులు లేవు.

ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తం గులాబీ జెండానే ఎగురుతోంది.సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, కోహిర్, నర్సాపూర్, మెదక్.. మున్సిపాలిటీ ఏదైనా గెలిచేది కారు గుర్తే.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారి సుడిగాలి పర్యటనకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణ వీధుల గుండా సాగిన భారీ రోడ్ షోలో హరీష్ రావు గారికి సంగారెడ్డి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గులాబీ జెండాలతో, జై తెలంగాణ - జై కేసీఆర్ నినాదాలతో సంగారెడ్డి వీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ హరీష్ రావు గారు ముందుకు సాగారు.

మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు కామెంట్స్...

మోసం చేసిన వాళ్లకు ఓటేస్తామా? అన్నం పెట్టిన కేసీఆర్ కు ఓటేస్తామా? హామీల పేరుతో జనాలకు సున్నం పెట్టిన రేవంత్ రెడ్డికి ఓటేద్దామా? ప్రజలు ఆలోచించుకోవాలి.తెలంగాణ సాధిస్తానంటే సాధించి చూపించింది కేసీఆర్.. రూ. 2000 పింఛన్ ఇస్తానంటే ఇచ్చింది కేసీఆర్.. కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, కేసీఆర్ కిట్ కింద రూ. 13,000 ఇచ్చి చూపించింది కేసీఆర్. ఇదీ అసలు నాయకుడి లక్షణం.సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగింది. రూ. 34 కోట్లతో ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి అక్కచెల్లెళ్ల కష్టాలు తీర్చాం. చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు రోడ్లు, లైట్లు, డివైడర్లు అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం.ఆనాడు చింతా ప్రభాకర్ గారు ఓడిపోయినా సరే.. సంగారెడ్డికి మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ మంజూరు చేశారు కేసీఆర్ గారు. రూ. 50 కోట్లు, రాణఖీ కింద రూ. 25 కోట్లు ఇచ్చి సంగారెడ్డిని అభివృద్ధి చేశాం.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లయింది. సంగారెడ్డిలో ఎక్కడైనా ఒక్క రూపాయి పని చేశారా? ప్పుడు ఎన్నికల కోసం శాంక్షన్లు, టెండర్లు లేకుండా కొబ్బరికాయలు కొట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు.వార్డుకు రూ. 8 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. రెండేళ్లలో 8 రూపాయలు కూడా ఇవ్వని వాళ్లు ఇప్పుడు కోట్లు ఇస్తారంటే ఎవరు నమ్ముతారు?రేవంత్ రెడ్డిది కమీషన్ల ప్రభుత్వం. రూ. 95 వేల కోట్ల టెండర్లు పిలిచి డబ్బులు ఇవ్వడానికి ఉన్నాయి, రూ. 40,000 కోట్లు కాంట్రాక్టర్లకు మిత్రులందరికీ కమిషన్లు తీసుకోవడానికి డబ్బులు ఉన్నాయి కానీ.. రిటైర్డ్ ఉద్యోగులకు, పీఆర్సీ, డిఏ బకాయిలు ఇవ్వడానికి మాత్రం డబ్బులు లేవా..కాంట్రాక్టర్లు కమీషన్లు ఇస్తారు.. రిటైర్డ్ ఉద్యోగులు కమీషన్లు ఇవ్వరని వాళ్లకు ఇవ్వడం లేదా? అవ్వతాతలకు పెన్షన్ ఇవ్వడానికి, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి డబ్బులు ఇవ్వడానికి లేని డబ్బులు కాంట్రాక్టర్లకు ఎక్కడి నుంచి వచ్చాయి?కేసీఆర్ గారు ఉద్యోగులకు 72% పీఆర్సీ ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక పీఆర్సీ లేదు, డిఏ లేదు. ఉద్యోగులను పట్టించుకునేది లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని పథకాలకు కోతలు పెట్టారు. గొర్రెల పంపిణీ బంద్, రంజాన్ తోఫా బంద్, చేప పిల్లల పంపిణీ బంద్.. కేసీఆర్ తెచ్చిన పథకాలన్నీ ఎగ్గొట్టారు.రేవంత్ రెడ్డి అసలు ఎవరో, నకిలీ ఎవరో ప్రజలకు తెలుసు. హామీలు ఇచ్చి అమలు చేసిన కేసీఆర్ అసలు. 4000 పెన్షన్, 2500 మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, తులం బంగారం.. ఏదీ ఇవ్వకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డి నకిలీ.రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే మురికి కంపు కొడుతోంది. గల్లీల్లోని మురుగు కాల్వల్లోని నీళ్లలాగే.. ముఖ్యమంత్రి నోటి నుంచి మురికి భాష వస్తోంది.

కేసీఆర్ ను తిడితే పేదోడి కడుపు నిండుతుందా? హరీష్ రావు ఎత్తు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి తిడితే పేదోడి కడుపు నిండుతుందా?

మీరు ఇవ్వాల్సిన 4000 పెన్షన్, 2500 మహాలక్ష్మి డబ్బులు ఇస్తే పేదోడి కడుపు నిండుతుంది.అవ్వతాతలకు రూ. 4000 పెన్షన్ ఇస్తానని చెప్పి.. ఈ 26 నెలల్లో ఒక్కో బామ్మకు, తాతకు రేవంత్ రెడ్డి రూ. 52,000 బాకీ పడ్డాడు. ఆ డబ్బులు అడిగితేనేమో బూతులు తిడుతున్నాడు.

రుణమాఫీ పేరుతో దేవుళ్ల మీద ఒట్టేసి మోసం చేశారు. ఆగస్టు 15 కల్లా చేస్తానన్నాడు.. ఇప్పుడు ఏ ఊర్లో చూసినా రైతులు ఆందోళన చేస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా.. రేవంత్ రెడ్డి నువ్వు ఏ ఊరికైనా రా.. లేదా కొడంగల్ కు రమ్మన్నా వస్తా.. రుణమాఫీ పూర్తిగా జరిగిందో లేదో తేల్చుకుందాం.హైదరాబాద్ నుండి నేను వచ్చేటప్పుడు సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నా. సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నర్సాపూర్, మెదక్.. ఇలా ఉమ్మడి మెదక్ జిల్లా అంతటా ఎగిరేది గులాబీ జెండానే.కాంగ్రెస్ కు ఓటు వేయకపోతే మున్సిపాలిటీలకు నిధులు రావని బెదిరిస్తున్నారు. నిధులు ఎవరి సొత్తు కాదు.. ఫైనాన్స్ కమిషన్ నుంచి నేరుగా వచ్చే హక్కు మనది. ఆ డబ్బులు లెక్కపెట్టి తెచ్చే బాధ్యత నాది, చింతా ప్రభాకర్ మీ ఇంటి బిల్లులు ఆపే దమ్ము ఎవరికీ లేదు. మీకు రావాల్సిన ఇల్లు అయినా, బిల్లులైనా ఇప్పించే బాధ్యత మేము తీసుకుంటాం.

సంగారెడ్డిలో కారు గుర్తుపై గుద్దే గుద్దుకు.. జూబ్లీహిల్స్ లో ఉన్న రేవంత్ రెడ్డికి బువ్వ దిగకూడదు. ఈ ఎన్నికల్లో ఓటుతో రేవంత్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలి.ఇంకో రెండేళ్లలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. అప్పుడు సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ ఉంటారు, మంత్రిగా నేను ఉంటా. సంగారెడ్డి అభివృద్ధికి మేము గ్యారెంటీ.చింతా ప్రభాకర్ ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు. క్యాంప్ ఆఫీస్ లో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. జగ్గారెడ్డి లాగా అడ్రస్ లేకుండా పోయే రకం కాదు.అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధిని కొనసాగించండి అని సంగారెడ్డి ప్రజలను కోరుతున్నానన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

4,5,6,7,8,9,1 వార్డులలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మహిళలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందోలుజోగిపేట మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులను జరుగుతున్నాయని, కానీ వాటి వలన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తమకు లభించడం లేదని, అందోలులో కూరగాయాల మార్కెట్ (సంత) లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఆర్టీసీ బస్సులు కూడా అపడం లేదని వారు ఆయన ముందు ప్రస్తావించారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి మహిళలు అర్థికంగా స్థిరపడేందుకు వ్యాపార రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రైవ క్లినింగ్ సెంటర్‌లు, టైలరింగ్, ఎంబ్రాయిడర్ వర్కింగ్, కూరగాయాలు దుకాణాలు వంటి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు తనవంతు సహయ సాకారాలను అందిస్తానని ఆయన హామీనిచ్చారు. సంగుపేట చౌరస్తా వద్ద కూరగాయాల మార్కెట్ ఏర్పాటుకు షెడ్‌ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. అంతేకాకుండా యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫేడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గజ్జడ కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆర్.ప్రదీప్‌గౌడ్, హరికృష్ణాగౌడ్, డి.శివశంకర్, తోట్ల రామకృష్ణ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సురోత్తమ్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో దుబ్బాకను దోచుకున్నారు.

**దుబ్బాక మేజర్ న్యూస్...**

బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక అభివృద్ధి కుంటూపడిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. దుబ్బాక నిధులను గత పాలకులు సిద్దిపేటకు తరలించి దుబ్బాక కు అన్యాయం చేయడం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించని టి పి సి సి ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి పై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ రామలింగారెడ్డి కాలని చేరువాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇండిపెండెంట్ మద్దతుగా ప్రచారం నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి పై అధిష్టానానికి సూచించడం జరిగిందని తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని మీడియాకు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సన్నబియ్యం రేషన్ కార్డులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే దుబ్బాక బస్ డిపోకు 10 బస్సులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడడం తప్ప అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కెసిఆర్ ఇంట్లో దోచుకున్న డబ్బుల వాటాల విషయంలో పంచాయతీ నడుస్తుందని ఆరోపించారు.ఇప్పటికైనా మున్సిపాలిటీలోని ఓటర్లు ఆలోచించి బిఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు.

# ప్రజావాణి తాత్కాలిక వాయిదా.

(మొదటి పేజీ తరువాయి..)

పాటు ఎన్నికల జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, మున్సిపాలిటీ ఏరియాలలో కూడా యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి మండలాలలో ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని ప్రజల వినియోగించుకోవాలని వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు

# ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం సందర్శించారు.ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం నాటితో ముగియగా, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన కౌంటింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, ఎన్నికల విధుల్లో నియమించబడినపోలీసు సిబ్బంది చివరి రోజైన ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో ఫెసిలిటేషన్ సెంటర్ కు తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు.కలెక్టర్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ జోరుగా ప్రచారం

## గడప గడపకు ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ లో ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జెల కాంతం ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా 3, 4,వ వార్డ్ లలో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణఖేడ్ పట్టణంలో చేపట్టిన పనుల గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని నారాయణఖేడ్ పట్టణ ప్రజానీకానికి ఎంపీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# బస్తి మే సవాల్

## హోరా హోరిగా కుస్తీ పోటీలు ముగిసిన ఉర్సు ఉత్సవాలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామంలో ఈనెల 4వ తేదీ నుండి నిర్వహిస్తున్న హజరత్ సుల్తాన్ అహెమాద్ షా తర్కిరహమత్ తులనే ఉర్సు (జాతర) ఉత్సవాలలో భాగంగా చివరి రోజు ఆదివారం నాడు కుస్తీ పోటీలు నిర్వహించారు ఈ యొక్క కుస్తీ పోటీలో మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రల నుండి మల్లా యోధులు పాల్గొని వారి వారి యొక్క ప్రతిభ కనబరిచారు కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని వెండి కడియం వరకు హోరా హోరిగా నువ్వా నేనా అనే విధంగా జరిగాయి చివరి కుస్తీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఐదు తులాల వెండి కడియం గ్రామ సర్పంచు కె.శ్రావణి నిరంజన్ స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ వివిధ గ్రామాల సర్పంచుల చేతుల మీదగా అందించారు వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో మరియు గ్రామస్తులందరు పాల్గొని విజయవంతం చేశారు. ఈయొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్,ఎస్సై చైతన్య కిరణ్,ఉప సర్పంచ్ పెద్దగొల్ల మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తలసేమియా బాధితులకు జీవనదీపంగా యువత సేవ

### సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో, సర్పంచ్ గడిల శ్రీనివాస్ గౌడ్ సౌజన్యంతో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఇంకొకరి జీవితంలో వెలుగు నింపిన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, రక్తదాతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ రక్తదాన శిబిరం గ్రామంలో సేవా భావాన్ని మరింత బలపరిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు

## కోహిర్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..!

**కలిసి నడుదాం.. కాంగ్రెస్ పార్టీని గెలిపిదాం..!**

**మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్**



**కోహిర్ మేజర్ న్యూస్:**

కోహిర్ మున్సిపాలిటీని హైదరాబాద్ తరహాలో సర్వంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్ అన్నారు. ఆదివారం కోహిర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు చేసిన మోసాలను ఎండగడుతూ ఏ ఒక్క అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వలేని కేసిఆర్ అని ప్రశ్నించారు..? అధికారం కోసం అమలుకు నోచుకొని హామిలిచ్చే ఘనత కేసిఆర్ కుటుంబానికే దక్కిందని మండిపడ్డారు. నిధుల మళ్లింపు ఆరోపణలు బీఆర్ఎస్ హయాంలో కోహిర్ అభివృద్ధికి రావాల్సిన నిధులను అప్పటి మంత్రి హరీష్ రావు సిద్దిపేటకు మళ్లించారని ఆరోపించారు. కేసిఆర్ చేసిన అభివృద్ధి శూన్యమని,నేటికీ గల్లీ గల్లీలో సమస్యలు ప్రజలను వేధిస్తూనే ఉన్నాయని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మార్క్ అభివృద్ధి గ్రామ పంచాయతీగా ఉంటే నిధులు తక్కువగా వస్తాయనే ఉద్దేశంతో కోహిర్‌ను మున్సిపాలిటీగా మార్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కోహిర్ మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. "కోహిర్ గల్లీ గల్లీ అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మోడల్ మున్సిపాలిటీగా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్ విది దీపాలు, పారిశుద్ధ్యం, వ్యవస్థను పటిష్టం చేసి, మురుగు నీటి సమస్య లేకుండా చేస్తామని హామిచ్చారు. ఈ కార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు శంశీర్ అలీ, ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్, జహీరాబాద్ లో బిఆర్ఎస్ పక్కా..!

**అభివృద్ధి కేసిఆర్ తోనే సాధ్యం**

**రూ.4వేల పెన్షన్, రైతుబందు ఉసే లేదు**

**ఎన్నికల ప్రచారం రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్ రావు**

**జహీరాబాద్, మేజర్ న్యూస్**

: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోహిర్, జహీరాబాద్ లో మాజి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించారు. ఆదివారం ఏర్పాటు చేసిన రోడ్ షోలలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారిందని విమర్శించారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ. 200 కోట్లు ఖర్చు చేశామని, బాగారెడ్డి ఫ్లై ఓవర్, గల్లీ గల్లీలో సిసి రోడ్లు అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. తులం బంగారం ఏమైందని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైందని ప్రశ్నించారు. అంటే మాట్లాడడు. నోటీసులు ఇచ్చి, కేసులు పెడితే భయపడేది లేదని హెచ్చరించారు. కోహిర్, జహీరాబాద్ మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తమ్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, పార్టీ మండలాల అధ్యక్షులు నర్సింలు యాదవ్, తట్టు నారాయణ, వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు ఉమర్ హైమాద్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్రవంతి అరవింద్ రెడ్డి, సాయికుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆనంద్, బిలాల్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మరో అవకాశం ఇవ్వండి వార్డును అభివృద్ధి చేసే బాధ్యత నాది 27వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని 27 వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్ కౌన్సిలర్ అభ్యర్థి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం భారీ ర్యాలీగా నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆమె ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డులోని సమస్యలను తెలుసుకుని, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వార్డుకు సంబంధించిన పలు కాలనీల్లో పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తారని మాట ఇచ్చారు.ప్రజలకు మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి అంశాలపై తమ ప్రణాళికలను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు తమ సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి సంగారెడ్డి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నాగ నర్సు స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల్లోని వినూత్న ఆలోచనల సమాహారమే ఎడ్యు ఎక్స్పో

**జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి**
**ఎక్స్పోలో ప్రాజెక్టులతో ఆకట్టుకున్న విద్యార్థులు**
**అలరించిన ఎడ్యు ఎక్స్పో 2026 కార్యక్రమం**





**జిన్నారం మేజర్ న్యూస్:**

విద్యార్థులలో సృజనాత్మకత,శాస్త్రీయ దృక్పథం వినూత్న ఆలోచనలను వెలికితీయడానికి ఎడ్యు ఎక్స్పో కార్యక్రమాలు మంచి వేదికగా నిలుస్తాయని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం డివిజన్లోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎడ్యు ఎక్స్పో 2026 కార్యక్రమాన్ని ఆయన స్కూల్ ఫౌండర్, డైరెక్టర్ ఘనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్సు, గణితం, సాంఘిక శాస్త్రం కలలకు సంబంధించి తయారు చేసిన ప్రాజెక్టులను ఆయన తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడమే కాకుండా అభ్యాసన కార్యక్రమాలు సైతం జిజ్ఞాసను పెంపొందిస్తాయని అన్నారు. సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథం వినూత్న ఆలోచనలు ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమాలు చక్కటి వేదికగా నిలుస్తాయన్నారు. ఆయా సబ్జెక్టులపై మెలకువలు నైపుణ్యాలను తెలుసుకునే అవకాశంతోపాటు నలుగురితో పంచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఇక నేటి ఆధునిక యుగంలో రోబోటిక్స్ ఆవశ్యకత ఎంతో అవసరమన్నారు.రోబోటిక్స్ విద్యపై విద్యార్థులు ఆసక్తి కనబరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు నమూనాలను స్టాళ్లను ఏర్పాటు చేసి ఎక్స్పోలో ప్రదర్శించడం మంచి పరిణామన్నారు.ప్రతి ఒక్కరిలో కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉంటుందని అందుకు సరైన వేదిక లేక నైపుణ్యాలను ప్రదర్శించ లేకపోతున్నారని పేర్కొన్నారు. ఎక్స్పో లో ఉత్తమ ప్రాజెక్టుల రూపొందించిన విద్యార్థులను అభినందించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్టులు అందించారు. కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్, డైరెక్టర్ ఒగ్గు సతీష్ కుమార్, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా 7వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థివంశీ యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నన్ను గెలిపిస్తే వార్డును అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని 7వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వంశీ యాదవ్ తెలిపారు. వీధిలైట్లు పారిశుధ్యం సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెడతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానని తనని ఆశీర్వదించాలని కోరారు.



# జగ్గారెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

హిమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్) అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ నల్గొండ సిటిజన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మన్నాపల్లి గ్రామానికి చెందిన మొడుసు మహేందర్ కుటుంబానికి టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. చికిత్సకు సుమారు రూ.30 లక్షలు అవసరమవుతాయని వైద్యులు తెలిపిన నేపథ్యంలో, ఆపదలో ఉన్న కుటుంబానికి మానవత్వంతో స్పందించిన జగ్గారెడ్డి తన వంతుగా ఈ సహాయం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సమక్షంలో ఆదివారం (08-02-2026) గ్రామ సర్పంచ్ సి. రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా ఈ నగదు వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. రామచందర్, ఉపాధ్యక్షులు బి. మల్లేశం, యువజన అధ్యక్షులు నరేందర్, ఉప సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు నరసమ్మ బుచ్చయ్య, రామ గౌడ్, అలాగే నాయకులు రాములు, యాదయ్య, బందయ్య, రఫీ, పరమయ్య, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..!**
**ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ హైమాద్ అలీ**



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, తమను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ మహ్మద్ హైమాద్ అలీ అన్నారు. ఆదివారం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయ వ్యవ స్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్ ల సహాకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని అన్నారు. అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్ వీదీ దీపాలు, ప్రజలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, నిరు పేదలకు రేషన్ కార్డులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బాబా బుడాను దర్గను సందర్శించిన ,(మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్.)

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని దేవనూర్, పాలడుగు గ్రామాల శివారులో గల బాబా బుడాను దర్గా ఉరుసు ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మరియు నరసింహారెడ్డి పాల్గొని చాదర్ సమర్పించినారు .నిన్న మొన్న సర్కారు గంధాలు ,వివిధ గ్రామాల గంధాలు సమర్పించినారు .ఆదివారం కుస్తీల పోటీ ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది. మొదటి బహుమతి 6తులాలు,రెండో బహుమతి ఐదు తులాలు వెండి కడియాలు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేతులమీదుగా అందజేసినారు.మూడు రోజులుగా ఎంతో వైభవంగా జాతర జరిగినది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, వట్పల్లి ఎస్సై లవ కుమార్, ఎస్సై 2 శ్రీశైలం, ఏఎస్ఐ ,సిబ్బంది కలిసి బందోబస్తు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో పాటు, దేవనూర్ సర్పంచ్ రామన్న,మాజీ ఎంపీటీసీ నర్సింలు ,కమర్ ,వీరారెడ్డి ,శివాజీ రావు, షకీల్, ప్రజలు పాల్గొన్నారు.

# 8వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి చిరుమని సంధ్య సురేష్ ముదిరాజ్ విస్తృత ప్రచారం

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అధికార పార్టీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిరుమని సంధ్య సురేష్ ముదిరాజ్ 8వ వార్డు కాజిపల్లి లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు వేయమని అభ్యర్థించారు. తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బ్యాలెట్ నమూనా పత్రాన్ని ఓటర్లకు చూపిస్తూ చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజా పాలన సంక్షేమ పథకాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ,వార్డు ఓటర్లు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటా..

## నన్ను ఆదరించండి

## 15వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్

## రోడ్ షో లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

## రోడ్ షోలో విస్తృత ప్రచారం



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం రోడ్ షో ద్వారా జోరుగా కొనసాగుతోంది. 15వ వార్డులో యువ నాయకుడు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ ప్రచారాన్ని నిర్వహించారు. పలు వార్డులో రోడ్ షో ద్వారా యువకులు మహిళలను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఓటర్లను కోరారు. శంబిపూర్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తమ బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను వినంబరంగా విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటైన గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా రెపరెపలాడించాలని వార్డు ప్రజలను కోరారు. యువతకు అవకాశం కల్పించాలని ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ పటాన్ చెరు ఇన్చార్జి ఆదర్శ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, బిఆర్ఎస్ అభ్యర్థులు, కార్యకర్తలు, వార్డు ఓటర్లు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టండి


## - సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు: మేజర్ న్యూస్**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి, కార్మిక వ్యతిరేక చట్టాలను తరిమికొట్టాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని, నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా చెందిన పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మారబోతున్నాయని అన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు, సీనియర్ కార్మిక నాయకులు నరేందర్, రవి, రావు, లక్ష్మారెడ్డి, సాంబశివరావు, అశోక్, ఖాజా మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




## కమనీయంగా మల్లన్న కళ్యాణోత్సవం



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్లోని మల్లన్న బస్తీలో ఆదివారం మల్లన్న కళ్యాణాన్ని నిర్వాహకులు ఘనంగా జరిపించారు. మల్లన్న జాతర సందర్భంగా మూడవ రోజు ఆదివారం మల్లన్న కళ్యాణం సందర్భంగా నిర్వాహకులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం జాతర ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అగ్నిగుండాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలతో మల్లన్న బస్తీలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వి. నారాయణరెడ్డి, వి. చంద్రారెడ్డి, మాధవరెడ్డి, రాజేందర్రెడ్డి, వి. హనుమంత్ రెడ్డి, యాదిరెడ్డి, వి. వేణు పాల్ రెడ్డి, వి. వరప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్ ప్రచారానికి స్థానికుల బ్రహ్మరథం



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికలవేళ బిఆర్ఎస్ అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్ ప్రచార పరవంలో జోరుగా ముందుకెళ్తున్నారు. గండి స్వప్న కుమార్ యాదవ్ బిఆర్ఎస్ ఆరో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారాన్ని జిఎంఆర్ కాలనీ ఖాజీ పల్లి లో ఆదివారం ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గండి స్వప్న కుమార్ యాదవ్ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. కారు గుర్తు నమూనా పత్రాలతో వార్డులో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. మహిళలు, యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వార్డులో స్వతంత్ర అభ్యర్థి చిట్ల సరిత సత్యనారాయణ ప్రచారానికి స్థానికుల బ్రహ్మరథం

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికలవేళ స్వతంత్ర అభ్యర్థి ప్రచార పరవంలో జోరుగా ముందుకెళ్తున్నారు. మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ సతీమణి చిట్ల సరిత స్వతంత్ర అభ్యర్థిగా ఆరో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారాన్ని ఆదివారం జోరుగా కొనసాగిస్తున్నారు. వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సరితా సత్యనారాయణ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. బ్యాట్ గుర్తులతో వార్డులో హల్చల్ చేస్తూ ప్రచారాన్ని చేపట్టడం విశేషం. మహిళలు యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్తోనే.. అభివృద్ధి సాధ్యం

## సాధ్యం కానీ హామీలిచ్చే వారిని నమ్మకండి

## మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు

## 10 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి అధికార పార్టీకే సాధ్యమవుతుందని 10వ వార్డు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 10వ వార్డులో ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని. హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ఓటర్లను కోరారు. చిత్త శుద్ధితో పని చేస్తాన్నని ఆశీర్వ అన్నాతికలు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నీటి సమస్య, మురికి కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య పనులు వంటివి పరిష్కరిస్తా మన్నారు. ప్రజాసేవ చేసేందుకు కౌన్సిలర్ గా తనకు అవకాశం కల్పించాలని కోరారు. మంత్రి సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానన్నారు. వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారం లేని పార్టీకి ఓటు వేసి మోసపోవద్దన్నారు.ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ ప్రజలు అభివృద్ధి చేసే ప్రభుత్వా నికే పట్టం కట్టాలని కోరారు.

# అబాకాస్ రాష్ట్రస్థాయి పోటీల్లో బొల్లారం విద్యార్థినికి తృతీయ స్థానం

**జిన్నారం మేజర్ న్యూస్:**





బొల్లారం డివిజన్ పరిధిలోని వశిష్ట పాఠశాలకు చెందిన మూడవ తరగతి విద్యార్థిని దీక్షిత రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థిని ప్రతిభను ప్రశంసిస్తూ ట్రోఫీతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల తరఫున విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడంపై పాఠశాల కరస్పాండెంట్ లోకనాథం ప్రిన్సిపల్ హైమావతి విద్యార్థిని దీక్షితను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థిలోని గణిత నైపుణ్యాలను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# 34వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి రజీయబేగం ప్రచారంకు బ్రహ్మరథం

**జహీరాబాద్, మేజర్ న్యూస్:**



మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు జహీరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అభ్యర్థి రజీయబేగం యాదుల్ ప్రచార పరవంలో జోరుగా ముందుకెళ్తున్నారు. బిఆర్ఎస్ 34వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రజీయబేగం యాదుల్ ఓటర్లను కోరారు. ఒక్క అవకాశం ఇవ్వాలని వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. కారు గుర్తు నమూనా పత్రాలతో వార్డులో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. మహిళలు, యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు ఫయాజ్, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన మారుతి పటేల్ కాంగ్రెస్ పార్టీని వీడి తన అనుచరులు సుమారు 100 మందితో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ప్రచారంలో దూకుడు పెంచిన 7 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి శరత్ యాదవ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 7 వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి శరత్ యాదవ్ అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. మా అధినేత కెసిఆర్ ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు.

# ఆశీర్వదించండి వార్డును అభివృద్ధి చేస్తా 17 వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నౌషీన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 17 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నౌషీన్ మున్నా అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆమె అన్నారు. మా అధినేత కెసిఆర్ ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆమె అన్నారు.

# అడుగడుగునా ఫుట్బాల్ గుర్తుకు జన నీరాజనాలు

## ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి జ్యోతి నాగరాజు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 30వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతి నాగరాజు ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఫుట్బాల్ గుర్తుపై బరిలోకి దిగిన ఆమెకు వార్డు ప్రజల నుంచి అడుగడుగునా ఆదరణ లభిస్తున్నట్టు కనిపిస్తోంది.మంగళవారం వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన జ్యోతి, ఓటర్లను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫుట్బాల్ గుర్తు చురుకుదనం, జట్టు భావన, అభివృద్ధి సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు.కౌన్సిలర్గా అనుభవం ఉన్న వ్యక్తిగా ప్రజల అవసరాలు, సమస్యలు తనకు బాగా తెలిసినవేనని ఆమె అన్నారు. ఆ అనుభవంతోనే ఎన్నికల బరిలోకి దిగానని, ఈసారి మరింత సమర్థంగా సేవలు అందిస్తానని చెప్పారు.వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్య, మహిళలు, యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్గా పనిచేస్తానని స్పష్టం చేశారు.తాను విద్యావంతురాలినని, ఎంఎస్సీ, బీఈడీ అర్హతలు కలిగి ఉన్న నాగరాజుతో కలిసి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వార్డు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని, ఫుట్బాల్ గుర్తుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో చంద్రిక, కరుణాకర్, శ్రీధర్, రమేష్ రెడ్డి, రాము, సాయి, పావయ్య, నవీన్ రెడ్డి, రఘు, సతీష్, వెంకన్న, ఉమా, ప్రమీల, యాదమ్మ, నరసింహులు, కృష్ణ, అంజనేయులు, కిట్టు, తులసి, నాగమణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట లో జయమ్మ... సంగారెడ్డి లో నిర్మలమ్మ

**కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న తల్లీ కూతుళ్ళు**

**8 కోట్ల తో ఒక్కో వార్డులో అభివృద్ధి, పేదలకు ఇంటి స్థలాల హామీ తో ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి రెండు రోజుల్లో తెర పడనుండటం తో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో దూకుడు పెంచింది. సంగారెడ్డి లో శనివారం జరిగిన ప్రజలతో జగ్గారెడ్డి ముఖాముఖి సభ వియవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఆదివారం ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. సదాశివపేట లో జయా చైతన్య రెడ్డి, సంగారెడ్డి లో నిర్మలా జగ్గారెడ్డి ఇంటిటి ప్రచారం లో పాల్గొన్నారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున పట్టణం లో ని 11,31,32,33,6 వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేయడం తో పాటు వార్డులో ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామన్నారు. మీ మనస్సు మాట వినండి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మరో పక్క సదాశివపేట మున్సిపాలిటీ లో జయా చైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. 17,18,4,8 వార్డులతో పాటు పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి జగ్గారెడ్డి అని, ఆయన మాట ఇస్తే చేసి తీరుతారని అన్నారు. సదాశివపేట లో సర్టిఫికెట్లు ఉన్న 5500 మందికి తో పాటు ఇల్లు లేని ప్రతీ పేదలకు ఇంటి స్థలాలు జగ్గారెడ్డి ఇచ్చి తీరుతారాన్నరు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా వార్డుల అభ్యర్థులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్ర రెడ్డి నగర్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నవరం మల్ల రెడ్డి ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు తమ కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేసి,ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యవర్గ సభ్యులను పరిచయం చెయ్యడం జరిగింది.జనరల్ సెక్రటరీ గా పి విశ్వనాథ్ రావు,హోనరాబుల్ ప్రెసిడెంట్ గా జగన్నాథ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా పి శ్రీనివాస్ రెడ్డి,బి వీర రెడ్డి,జి మల్లా రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గా డి విష్ణువర్ధన్ రెడ్డి,జే విఠల్ రెడ్డి,బూరుగడ్డ రాకేష్ రాజ్,ట్రెజరర్ ఏ మహిపాల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వి సంతోష్ రెడ్డి,ఏ రాహుల్ రెడ్డి,టి రాజశేఖర్,జి సంజీవ రెడ్డి,జాయింట్ సెక్రటరీ గా పి రామకృష్ణ రెడ్డి,కె గోపాల కృష్ణ,కె శ్రీనివాస్,శ్యామ్ సుందర్,కల్చరల్ సెక్రెటర్ యు పెంటయ్య,పి సురేందర్ రెడ్డి,డి పాండురంగ రెడ్డి,టి ఆంజనేయులు గౌడ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి సురేందర్ రెడ్డి,ఏ రాజయ్య,పి జనార్ధన్ రెడ్డి,కె వీర స్వామి,పి అశోక్ రెడ్డి,పి శ్రీనివాస్ గౌడ్,ఎన్ శివరామకృష్ణ,డిఆర్కె రెడ్డి.అలాగే వేరు అందరికీ కార్పొరేటర్ గారు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఇంద్రేశంలో హస్తం గర్జన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు

# ఊహించని జనసంద్రం

**18 వార్డులపై కాంగ్రెస్ దూకుడుడ అభివృద్ధి హామీలతో కాట, నీలం మధు పిలుపు**

**"అభివృద్ధి మా బాధ్యత" ప్రజల్లో నమ్మకం పెంచిన కాంగ్రెస్ నేతలు**

**ఎన్నికల వేడి పెంచిన ఇంద్రేశం సభ హస్తం వైపు ప్రజల మొగ్గు**

**మున్సిపాలిటీలో మార్పు కోసం ఓటేయండి కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి**

**శివాజీ విగ్రహం వద్ద రాజకీయ సందడి భారీగా తరలివచ్చిన ప్రజలు**

**ఇంద్రేశం ఎన్నికల్లో కాంగ్రెస్ శక్తి ప్రదర్శన**

**హస్తం గుర్తుకే మద్దతు సభలో మార్మోగిన నినాదాలు**

**సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం కాంగ్రెస్ స్పష్ట సందేశం.**

**మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్న లక్ష్యంతో భారీ సభ.**



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

.ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇంద్రేశం గ్రామంలోని శివాజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ భారీ జనసందోహంతో జరిగింది. గ్రామంలోని వివిధ కాలనీల నుంచి మహిళలు, యువత, పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేశారు. సభ ప్రాంగణం నినాదాలతో మార్మోగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి నీలం మధు, ఇంద్రేశం మున్సిపాలిటీ కోఆర్డినేటర్ పారిజాత నర్సింహా రెడ్డి హాజరయ్యారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సభలో మాట్లాడిన కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర అభివృద్ధి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి నీలం మధు మాట్లాడుతూ "ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. సంక్షేమ పథకాలు నిజంగా ప్రజలకు చేరాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలవాలి" అని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ప్రజల ఆశలు నెరవేర్చే పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు.నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలపరిచిన 18 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సభ ముగింపు సందర్భంగా కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. మొత్తం మీద ఈ కార్నర్ మీటింగ్‌తో ఇంద్రేశం మున్సిపల్ ఎన్నికల రాజకీయ సమీకరణాల్లో కాంగ్రెస్ పార్టీ కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు కనిపిస్తోంది.



## ఇంద్రేశం 14వ వార్డులో అనిల్ గౌడ్ దూకుడు

# కారు గుర్తుకే ప్రజల మొగ్గు!

- ఇంటింటా అనిల్ గౌడ్ ప్రచారండ వార్డ్‌లో మార్పు సంకేతాలు!
- ప్రచారంలో భారీ స్పందనడ 14వ వార్డు బీఆర్ఎస్ కోట అవుతుందా?
- అభివృద్ధి హామీలతో అనిల్ గౌడ్ దుమ్మురేపుతున్న ప్రచారం
- హారతులతో స్వాగతం అనిల్ గౌడ్‌కు ప్రజల మద్దతు వెల్లువ
- కారు గుర్తుకు ఓటేయాలంటూ ప్రజల్లోకి దూసుకెళ్తున్న అనిల్ గౌడ్
- ఇంద్రేశం రాజకీయాల్లో హీట్ పెంచిన 14వ వార్డు పోరు
- ప్రజల సమస్యలే అజెండా ప్రచారంలో ఆకట్టుకుంటున్న అనిల్ గౌడ్
- యువత-మహిళల మద్దతుతో వేగం పెంచిన అనిల్ గౌడ్ ప్రచారం
- 14వ వార్డు ఫైట్ టఫ్ కానీ ఫేవరెట్‌గా అనిల్ గౌడ్?

**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ 14వ వార్డులో ఎన్నికల సందడి రోజురోజుకు మరింత వేడెక్కుతోంది. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ ప్రచారాన్ని దూకుడుగా కొనసాగిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రివరకు కాలనీలు, వీధులు, బస్తీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకు ంటున్నారు.ప్రజలతో నేరుగా మాట్లాడుతున్న అనిల్ గౌడ్ "వార్డ్ అభివృద్ధి నా లక్ష్యండ గెలిస్తే ముందుగా డ్రైనేజీ సమస్యలు, చెత్త నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెడతా. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తా" అని హామీ ఇచ్చారు.ప్రచారం సందర్భంగా మహిళలు హారతులతో స్వాగతం పలకగా, యువత భారీగా పాల్గొని నినాదాలతో మద్దతు తెలిపారు. పెద్దలు తమ ప్రాంత సమస్యలను వివరించగా వాటిని ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని అభ్యర్థి భరోసా ఇచ్చారు. పలుచోట్ల స్థానికులు స్వచ్ఛందంగా ప్రచారంలో చేరడం విశేషంగా కనిపించింది.స్థానిక నాయకులు మాట్లాడుతూ, అనిల్ గౌడ్ ప్రజల్లో తిరిగే నాయకుడని, అవసరమైనప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. గతంలో పరిష్కారం కాని సమస్యలను ఈసారి తప్పకుండా తీర్చగల అభ్యర్థి ఆయనేనని పేర్కొన్నారు.ప్రచార బృందం "కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి బాట" నినాదంతో ప్రజలను ఆకట్టుకుంటోంది. 14వ వార్డులో పోరు ఉత్కంఠభరితంగా మారుతున్నప్పటికీ అనిల్ గౌడ్‌కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి .మొత్తంగా ఇంద్రేశం మున్సిపాలిటీ 14వ వార్డులో ఈసారి పోటీ హోరాహోరీగా మారగా, రాబోయే పోలింగ్ రోజుకు ముందు ప్రచారం మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## పార్టీలకు అతీతంగా సేవే లక్ష్యం స్వరూప గోపాల్ రెడ్డిని గెలిపించండి

- మన వార్డ్ మన మనిషి స్వరూప గోపాల్ రెడ్డి కి మద్దతు తెలపండి
- అభివృద్ధి, పారదర్శకత కోసం స్వతంత్ర అభ్యర్థికి ఓటేయండి
- ప్రజల సేవలో ముందుండే నాయకురాలు స్వరూప గోపాల్ రెడ్డి
- లక్డారం 2వ వార్డ్ పురోగతికి మీ ఓటు కీలకం
- మార్పు కోసం మెరుగైన సదుపాయాల కోసం స్వతంత్ర అభ్యర్థిని ఆశీర్వదించండి
- మన సమస్యలకు మన పరిష్కారం స్వరూప గోపాల్ రెడ్డి ని గెలిపిద్దాం
- సేవా సంకల్పంతో ముందుకొచ్చిన అభ్యర్థి మీ మద్దతు కోరుతున్నాడు
- ప్రతి ఇంటి అభివృద్ధి కోసం మీ ఓటు స్వరూప గోపాల్ రెడ్డికే



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

.ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం 2వ వార్డ్ కౌన్సిలర్ ఎన్నికలు రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. స్వతంత్ర అభ్యర్థి మాచనగరి స్వరూప గోపాల్ రెడ్డి ప్రచారం ఊపందుకుని ప్రత్యర్థి పార్టీలను ఆందోళనకు గురిచేస్తోంది.ఉదయం నుంచి రాత్రి వరకు కాలనీలు, బస్తీలు, గల్లీలు తిరుగుతూ ప్రజలను నేరుగా కలుస్తున్న స్వరూప గోపాల్ రెడ్డికి అనూహ్య స్పందన లభిస్తోంది. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకు తుండగా, యువత భారీగా ప్రచారంలో పాల్గొంటోంది. పెద్దలు సమస్యలు వివరించి అభివృద్ధి కోసం అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు."పార్టీలు కాదుడ పని చేసే మనిషి కావాలి" అనే నినాదంతో ముందుకెళ్తున్న ఆయన, తాగునీరు డ్రైనేజ్ రోడ్లు వీధి దీపాలు పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల పరిష్కారానికే తన ప్రాధాన్యం అని తెలిపారు."గెలిస్తే ప్రతి వారం ప్రజలతో సమావేశండ సమస్యలకు సమయపాలిత పరిష్కారం" అని హామీ ఇచ్చారు.ప్రజల్లో పెరుగుతున్న ఆదరణతో లక్డారం 2వ వార్డ్‌లో పోటీ తారాస్థాయికి చేరుకుంది. స్వతంత్ర అభ్యర్థి ప్రచారం ప్రభావం ఏ మేర ఉంటుందో అన్నది స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# మీ బలం నన్ను గెలిపిస్తుంది

- మీ బిడ్డగా వచ్చాను కారు గుర్తుకు భారీ మద్దతు కోరుతున్న అంజలి దుర్గారెడ్డి"
- "13వ వార్డులో దూకుడు ప్రచారం ఇంటింటికీ చేరిన బీఆర్ఎస్ అభ్యర్థి అంజలి దుర్గారెడ్డి"
- "ప్రతి ఇంటి సమస్య తెలుసుకుంటాడ అభివృద్ధి చేస్తా ఓటర్లను ఆకట్టుకుంటున్న అంజలి దుర్గారెడ్డి"
- "కారు గుర్తుపై ఓటేస్తే అభివృద్ధి గ్యారంటీ వార్డులో హామీల వర్షం"
- "బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమం కాంగ్రెస్‌తో అభివృద్ధి కుంటుపాటు"
- "వార్డు మార్పుకు నా ఓటు ప్రజలతో మమేకమైన అంజలి దుర్గారెడ్డి"
- "మహిళలు, వృద్ధులు, యువతతో నేరుగా మాట గ్రౌండ్‌లో బీఆర్ఎస్ జోరు"
- "సీసీ రోడ్లు, డ్రైనేజ్, లైట్స్ సమస్యలన్నింటికీ పరిష్కారం తెస్తా"
- "అత్యధిక మెజార్టీ లక్ష్యం 13వ వార్డులో బీఆర్ఎస్ బల ప్రదర్శన"
- "మీరే నా బలం బలగం ఓటర్లకు భావోద్వేగ పిలుపునిచ్చిన అంజలి దుర్గారెడ్డి"



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల అంజలి దుర్గారెడ్డి ఆదివారం వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. "మీరే నా బలండ బలగండ మీ బిడ్డగా మీ ముందుకు వచ్చాను, ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించండి" అంటూ ప్రతి ఇంటి ముందు ప్రజలను కోరారు.ప్రచారంలో భాగంగా అంజలి దుర్గారెడ్డి గల్లీగల్లీ తిరుగుతూ మహిళలు, వృద్ధులు, యువతతో మాట్లాడి వార్డు సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు, మురుగు కాలువలు, పారిశుధ్యం వంటి సమస్యలపై ప్రజల నుంచి నేరుగా వివరాలు సేకరించారు. ప్రజలు కూడా తమ సమస్యలను వివరంగా చెప్పడంతో ఆమె నోట్ చేసుకుంటూ పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు కనిపిస్తున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని విమర్శించారు. ప్రజల అవసరాలను గుర్తించే ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.తాను గెలిస్తే 13వ వార్డులో పూర్తి స్థాయి సీసీ రోడ్ల నిర్మాణం చేపడతానని, మురుగు కాలువల సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తానని, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీరు సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని చెప్పారు. మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.వార్డు అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజలతో ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.చివరగా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# బొప్పాపూర్ గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనం మంజూరు..

**గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు...**

**బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాలకు టాయిలెట్లు మంజూరు...**

**కేంద్ర ప్రభుత్వ ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో అభివృద్ధి పనులు...**

**ఎంపీ రఘునందన్ రావు కృషితో నిధులకు అధికార ఉత్తర్వులు జారి..**

**ఎంపీ రఘునందన్ రావును ధన్యవాదాలు తెలిపిన గ్రామ సర్పంచ్ బాను ప్రసాద్..**

**దుబ్బాక మేజర్ న్యూస్...**

బొప్పాపూర్ గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి ఎట్టకేలకు ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతి లభించింది. గ్రామ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వ ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా మంజూరు చేయబడ్డాయి. అలాగే గ్రామంలోని విద్యార్థుల సౌకర్యార్థం బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు కావడం జరిగింది. దీని ద్వారా విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత మెరుగుపడనుంది. ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఇప్పటికే జారీ అయ్యాయి. ఉత్తర్వుల మేరకు త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గ్రామంలో మౌలిక వసతులు మరింత బలోపేతం కావడానికి ఇది కీలకంగా మారనుంది. ఈ నిధులు బొప్పాపూర్ గ్రామానికి మంజూరు కావడంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కు ప్రత్యేక చొరవ నిరంతర కృషి ప్రధాన కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ ప్రజల తరఫున ఎంపీ రఘునందన్ రావు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..**



దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డు నుంచి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కాల్వ రజిత నరేష్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే వచ్చేదేమి లేదని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ తో నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకులు దుబ్బాక అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మౌలిక వసతులు రోడ్లు డ్రైనేజీ త్రాగునీరు వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రజాసేవ చేయడానికే వచ్చామని అభివృద్ధే మా లక్ష్యం మా తపన అని ఆయన స్పష్టం చేశారు. అందుకే ప్రజలు ఆలోచించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి కోరారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ సర్పంచి సల్కం మల్లేష్ యాదవ్ కీసర శ్రీనివాస్ సోలిపేట ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి.

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మున్సిపల్ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులయిన 12వ వార్డు కంపెరేఖ ఎల్లయ్య ,15వ వార్డు గొడ్డుబర్ల మానస భాస్కర్ 17వ వార్డు మహమ్మద్ సాజిద్ లను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12,15,17 మూడు వార్డులలో గత ఐదు సంవత్సరాల కాలంలో కనీస మౌలిక వసతులు కల్పించకుండా గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. 15వ వార్డు పరిధిలోని సరస్వతి నగర్ లో కనీసం మురుగు కాలువ కూడా నిర్మించకపోవడంతో ఇంటి ముందు మురుగునీరు నిండడంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనేక వీధులలో కనీసం సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించకుండా ప్రజలను విస్మరించారని విమర్శించారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ మాత్రమే అనిఅన్నారు. కార్మికులు రైతులు ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలు అవగాహన కలిగిన సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నీతి నిజాయితీగా అవినీతికి తావు లేకుండా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ప్రశ్నించే సిపిఎం పార్టీ అభ్యర్థులను మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు కంపే ఎల్లయ్య బత్తుల రాజు మహేష్ లక్ష్మీనరసయ్య మల్లయ్య,ల రమేష్ రాజేష్ యాదగిరి సుధాకర్ లక్ష్మి రేణుక కవిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం..

**-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి.**

**-సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ కవిత**



**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

ప్రజల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో రూ. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ముక్కీస కవితతో కలిసి రత్నాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఏఈ తిరుపతి రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్,గ్రామ శాఖాధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పులి సంచారం...

**-భయాందోళనలో మండల ప్రజలు**

**-అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సౌజన్య సూచన..**

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులో పులి సంచరిస్తూ పశువులపై దాడి చేసినట్లు వస్తున్నా వార్తల నేపథ్యంలో బెజ్జంకి మండల సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ పులి సంచారం నేపథ్యంలో మండలంలోని పలు సమీప గ్రామాలు గుగ్గిళ్ళ, తిమ్మాయిపల్లి, గాగిల్లాపూర్, దేవక్కపల్లి,రేగులపల్లి,పెరక బండ,గుండారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ బావుల వద్ద ఉండే పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వృద్ధులు,చిన్న పిల్లలను బయటకు వెళ్ళనివ్వకుండా చూడాలని, రైతులు ఒంటరిగా పంట పొలాల వద్దకు వెళ్లొద్దని ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సౌజన్య ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 1వ వార్డు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...

**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక మున్సిపల్ ఎన్నికల లో బాగంగా ప్రచారానికి వచ్చిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి 1 వ వార్డ్ ప్రజలతో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి. ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మద్దుల గాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకటో వార్డ్ లోని బీసీ కాలనీలో బీడీ కార్మికుల సమస్యలు వాటి పరిష్కారం కొరకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలకు న్యాయం పేద ప్రజల భవిష్యత్తు కోసం అనేక పథకాలు అందించిన పార్టీ ఈ దుబ్బాక మున్సిపల్ ఒకటో వార్డులోని బీడీ కార్మికుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని ఉపాధి కల్పిస్తానని నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా సహాయ సహకార అందిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కాలువ రజిత నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గళం...

## ఇంటింటి ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం...
## నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 15, 16, 19, 20వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజల గడపగడపకు చేర్చి విజయవంతంగా అమలు చేసిన ఘనత పూర్తిగా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి ప్రతి ఇంటికి నేరుగా లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ సామాజిక న్యాయం సమగ్రాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభు త్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని ప్రజలంతా ఐక్యంగా కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ఇంచార్జులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం పల్లె ప్రకృతి వనం...



(మొదటి పేజీ తరువాయి..)

చెత్తాచెదారం మద్యం సీసాలు ఖళీ వాటర్ బాటిల్లతో భయంకర దృశ్యాన్ని తలపిస్తుంది. గ్రామంలో పిల్లలు ఆటపాటలతో గడపడానికి వృద్ధులు సేద తీరడానికి ప్రజలు ఉదయం సాయంత్రం నడకకు గడపాల్సిన ప్రకృతి వనం నిర్వహణ లేకపోవడంతో పూర్తిగా నిరుపయోగంగా మారింది. పార్కులో పరిశుభ్రత లేకపోవడంతో దుర్వాసన వస్తుండగా, రాత్రి సమయాల్లో మందుబాబులకు మద్యం సేవించి అక్కడే సీసాలు పడవేస్తుండడంతో గ్రామస్తులు అక్కడికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. గత సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్,తెలంగాణ రాష్ట్రంలోని ఇక్కడ లేని విధంగా పల్లె ప్రకృతి వనం నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లా ఉన్నంత అధికారులు ఈ పార్క్ ను సందర్శించి ప్రశంసించారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు పల్లెపార్కులు ఏర్పాటు చేసినప్పటికీ వాటి సంరక్షణ పై సంబంధిత అధికారులు గ్రామ పాలకులు శ్రద్ధ చూపకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. తరచూ పారిశుద్ధ్యం పనులు నిర్వహించకపోవడం మొక్కలను సంరక్షించకపోవడంతో పార్కు చుట్టూ అడవిని తలపించే స్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పకృతి మనం పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉందని వెంటనే శుభ్రపరిచే పనులు చేపట్టే గార్డెన్ నిర్వహణ భద్రత చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

**పకృతి వనం పై శ్రద్ధ వహిస్తాం....**

***గ్రామ సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య....***

గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలనలో పకృతి వనం నిర్వహణ అధ్వానంగా మారిందని పల్లె ప్రకృతి వనంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు.

# 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షారుఖ్ ఖాన్ ప్రచారంలో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆదివారం మున్సిపల్ పట్టణంలోని 12వ వార్డు అభ్యర్థి షారుక్ ఖాన్ కి మద్దతుగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రజలతో సమీపంగా మాట్లాడుతూ, వారి సమస్యలను విని, మున్సి పల్ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మున్సిపల్ ప్రజల తో ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారాలు చెప్పారు. పారదర్శకత, జవాబుదా రీతనంతో పాలన ప్రజలకు అందించాలని ప్రతిపాదించారు ఇది ప్రజలలో ఆనందాన్ని రేకెత్తించింది. పట్టణ అభివృద్ధి వివరాలుమున్సిపల్ ఎన్నికల ద్వారా 12వ వార్డులో రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచబడతాయని వివరించారు. పేదలకు ఇళ్లు, ఆరోగ్య శ్రీ, సంక్షేమం కార్యక్రమాలు అమలుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు ఇది పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందనీ ఎమ్మెల్యే అన్నారు గత 10 సంవత్సరాలుగా డ్రైనేజీ నీరు త్రాగునీరు కలుస్తూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యల పై స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బస్సులో ఒరిజినల్ సర్టిఫికెట్లు మర్చిపోయిన యువతి:

## ఆచూకీ తెలిపిన వారికి 5 వేల నగదు బహుమతి
## సంగారెడ్డి - మెదక్ రూట్ బస్సులో ఘటన

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన ఓ యువతి తన ఉజ్వల భవిష్యత్తుకు ఆధారమైన ఒరిజినల్ సర్టిఫికెట్లను బస్సులో మర్చిపోయి ప్రస్తుతం ఆందోళనలో ఉంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పల్పనూరుకు చెందిన జుర్ల రాణి ఈనెల 5వ తేదీన సంగారెడ్డి నుంచి ఎమ్మెన్నార్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. తన వద్ద ఉన్న పదవ తరగతి షార్ట్ మరియు లాంగ్ మెమోలు, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం షార్ట్ మరియు లాంగ్ మెమోలను బస్సులోని ప్రయాణికుల డ్యాష్ బోర్డులో ఉంచారు. ఎమ్మెన్నార్ క్రాస్ రోడ్ రాగానే హడావిడిగా దిగే క్రమంలో ఆ సర్టిఫికెట్ల ఫైలును అక్కడే మర్చిపోయారు.

***రూ. 5,000 నగదు బహుమతి***

గత మూడు రోజులుగా బస్సు డిపోల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ ఒరిజినల్ సర్టిఫికెట్లు లభిస్తే, మానవత్వంతో వెంటనే 88975 70338, 8074044314 ఈ నంబర్లకు సమాచారం అందించాలని ఆమె కోరారు. ఆచూకీ తెలిపిన వారికి కృతజ్ఞతగా 5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.

# నల్ల పోచమ్మ ను దర్శించి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు, ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సకల సౌకర్యాలను కల్పించారు. జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి మాజీ కౌన్సిలర్ దుర్గేష్ సస్పెన్షన్

**అందోలు, మేజర్ న్యూస్:**

జోగిపేట మున్సిపాలిటీ 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ దుర్గేష్ ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తూ డీసీసీ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు నిర్ణయం తీసుకున్నారు. కుల సమీకరణలో కౌన్సిలర్ గా టికెట్టు కోల్పోయిన దుర్గేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం, మంత్రి దామోదర రాజ నరసింహ నిర్ణయించిన అభ్యర్థి జోగ్యాల చంద్రకళకు వ్యతిరేకంగా రెబల్ గా పోటీలో ఉన్నందుకు గాను ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు తెలిపారు. మున్సిపాలిటీ ఫరిధిలోని మూడు కౌన్సిలర్ స్థానాలను మాల కమ్యూనిటీకి కేటాయించడంతో 14 వ వార్డును మాదిగ కమ్యూనిటీ కి కేటాయించినట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని మంత్రి ద్వారా నాయకులు సూచించినా విత్ డ్రా కాక పోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గేష్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ లోకి వచ్చాడని అంతకు ముందు బీఆర్ఎస్ లో ఉన్నాడని ఇప్పుడు కూడా బీఆర్ ఎస్ పార్టీకి ప్రయోజనం చేకూర్చేందుకీ బరిలో ఉన్నట్లు పట్టణ ఎస్ సి సెల్ నాయకులు ఆరోపించారు.